
# సంవిత్ ప్రకాశన్

तमसो मा ज्योतिर्गमय


సంవిత్ ప్రకాశన్, భారతీయ వాస్తవ చరిత్రను, అలాగే ప్రాసంగిక విషయాలను, వెలుగులోకి తెచ్చే సంకల్పంతో నెలకొల్పబడిన దేశీయ ప్రచురణా సంస్థ. చరిత్రను విశ్లేషించి, ప్రస్తుత సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక పరిస్థితులతో సమన్వయపరుస్తూ తత్సంబంధిత విషయాలను ప్రచురించటానికి ఏర్పడ్డ సంస్థ.




## మానవోత్తమ రామ

శ్రీరాముణ్ణి మానవోత్తముడిని , పురుషోత్తముడిని చేసిన , రామాయణంలో మహర్షి వాల్మీకిచే చెప్పబడిన 16 గుణాలు – ఆయా గుణాలు రామాయణంలో ఏఏ సందర్భాలలో ప్రస్ఫుటితమైయ్యింది. ఆ గుణాలు ప్రస్తుత కాలంలో మనకు ఏవిధంగా వ్యక్తిత్వ వికాసానికి నిర్మాణానికి ఉపయోగపడతాయి. వివరించేదే ఈ పుస్తకం.

**₹100**




## రాజిల్లు రామభూమి – శ్రీ రామ జన్మభూమి

అయోధ్య రామజన్మ భూమి కోసం వేలాదిమంది బలిదానమయ్యారు. స్వాతంత్ర్యానంతరం కోర్టులలో న్యాయపోరాటం చేసిన హిందువులు చివరికి విజయం సాధించారు. శ్రీ రాముడు జన్మించిన పవిత్ర నగరపు చరిత్ర, జన్మస్థలం కోసం హిందువులు చేసిన 500ఏళ్ల పోరాట గాథలను తెలిపేదే ఈ పుస్తకం. అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం జరుగుతున్న సందర్భంలో ఆ చరిత్రను తెలుసుకుందాం.


**₹100**




## అడుగడుగున గుడి ఉంది

గుడి అంటే ఏమిటి? మంటపం, ముఖద్వారం, గర్భగృహం, దేవుడు, ధ్వజస్తంభం .... గుడి అంటే ఇదేనా?
తీర్థం ప్రసాదం, అక్షింతలు, శఠగోపం... గుడి అంటే ఇదేనా...? గుడి ఒక భావన... గుడి ఒక నిరంతరత... గుడి ఒక సజీవ సాక్ష్యం... గుడి ఒక చరిత్ర... గుడి మన భవిష్యత్తు...అలాంటి ఒక గుప్పెడు గుడుల కథే ఈ “అడుగడుగున గుడి ఉంది”.

**₹130**




## స్వర్ణభారతి (భారతీయ ఆర్థిక చరిత్ర)

బ్రిటిష్ వాళ్ళు వచ్చిన తరువాతనే ఆర్థికంగా నిలదొక్కుకుందని ప్రచారాన్ని తప్పని నిరూపిస్తూ, ఉజ్వల భారతీయ ఆర్థిక చరిత్రను మనకు వివరిస్తూ, భారత్ లో ఏమి లేదనుకునేవారు నిజానికి ఇక్కడ ఎంత ఉన్నదో తెలుసుకోవడానికి, అలాగే ఈ దేశంలో అన్నీ ఉన్నాయి అనుకునేవారు ఏమేమి ఉన్నాయో వివరాలు గ్రహించడానికి కూడా తప్పక చదవవలసిన`స్వర్ణభారతి’.

**₹220**





## చదువుల చెట్టు

మహాత్మా గాంధీ భారత ప్రాచీన విద్యావ్యవస్థను **"అందమైన చెట్టు"**గా పేర్కొన్నారు మరియు బ్రిటిష్ వారు దాన్ని నాశనం చేశారని అన్నారు. అయితే, వారు తొలగించే ముందు ఆ వ్యవస్థను అధ్యయనం చేసి విలువైన విషయాలను నమోదు చేశారు. భారత్‌ను విశ్వగురువుగా నిలిపిన ఈ విద్యా వ్యవస్థ ఎలా ఉండేదో, దాని గొప్పతనాన్ని "చదువుల చెట్టు" పుస్తకం ద్వారా తెలుసుకోవచ్చు.

**₹250**

www.samvitprakashan.com  +91 8520999562  @SamvitPrakashan  @Samvitprakashanmedia




## విజయపథం

ఒక్కటిగా ఉన్న భారతీయత ఎంతటి సార్వకాలిక-సార్వజనీన సత్యమో ఈ పుస్తకం మరోమారు ఋజువు చేస్తుంది. ఈ పుస్తకం విద్యార్థుల కోసం, మూల శాసనాల నుంచి సేకరించబడిన మౌలిక విజయ సూత్రాల విశేష మాలిక.


**₹150**




## విద్యకు విముక్తి

థామస్ బాబింగ్టన్ మెకాలే అన్నవాడు మన దేశంలో ఆవిష్కరించిన బ్రిటన్ జాతీయ విద్యా విధానం మన విద్యను బందీ చేసింది. విద్యాబోధన మాధ్యమ భాషగా సంస్కృతాన్ని తొలగించి ఆ స్థానంలో ఆంగ్లభాషను ప్రవేశపెట్టాడు. భారతీయ విద్యా సవరణకై 2020 జూలై 29వ తేదీ నాడు కేంద్రప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానాన్ని ఆవిష్కరించింది. ఈ నేపథ్యంలో ఈ రచన జరిగింది.


**₹120**




## హిందూజన రక్షకుడు ఛత్రపతి శివాజీ

శివాజీ జీవిత లక్ష్యం ఏమిటి? యవనుల నాశనమే తన జీవితాశయమని ఆయన ఎందుకన్నారు? యవనులు చేసిన దారుణాలు ఏమిటి? ఆ దారుణాలు చేయడానికి కారణమైన వారి మతసూత్రాలు ఏమిటి? ఇస్లామిక్ రాజ్యపు స్వభావం ఏమిటి? శివాజీ స్థాపించిన హైందవీ సామ్రాజ్య లక్షణాలు ఏమిటి?

**₹120**




## శ్రీ శివ భారతం

ప్రతికూల పరిస్థితిల్లో శిరసు వంచి, అనుకూల పరిస్థితుల్లో శిరసు నెత్తిన అపార రాజనీతి విశారదుడు, సమరాంగణ సార్వభౌముడు ఛత్రపతి శివాజి. అట్టి మహా పురుషుని జీవితాన్ని తెలుగు పాఠకుల కోసం, కడు రమణీయంగా ఆవిష్కరించిన గడియారం శేష శాస్త్రి గారి 'శివభారతం' ప్రధానంగా వీర రస కావ్యం, కరుణ, భీభత్సం, అద్భుతం వంటి అంగ రసాలు కూడా ఈ కావ్యంలో కనిపిస్తాయి.


**₹399**




## ఆధ్యాత్మిక ,క్షాత్ర తేజం సంత్ సేవాలాల్ మహారాజ్

ఆధ్యాత్మిక, క్షాత్ర తేజం సంత్ సేవాలాల్ మహారాజ్ సంక్షిప్త జీవిత పరిచయం.


**₹50**




## గాజుల లక్ష్మీనరసు చెట్టి

గాజుల లక్ష్మీనరసు చెట్టి మొదటి భారతీయ ఆంగ్ల వార్తాపత్రికను, ప్రింటింగ్ ప్రెస్సు ప్రారంభించారు. మద్రాస్ క్రెసెంట్, మద్రాస్ ప్రింటింగ్ ప్రెస్ ప్రపంచప్రఖ్యాతి పొందాయి.గాజుల లక్ష్మీనరసు చెట్టి మొదటి రాజకీయ సంస్థ మద్రాస్ నేటివ్ అసోసియేషన్ను స్థాపించారు. ఇది కూడా బాగా పేరు సంపాదించింది.


**₹150**




## మహేతిహాసం

భారతాన్ని మూల గ్రంథాధ్యయనం చేయకుండానే దుష్ట పక్షపాతం పెంచుకున్నవారి కాల్పనిక గాథలు ఎన్నో అపోహలనీ, అసత్యాలనీ పోగుచేశాయి. వాటిని తూర్పారబట్టి, అసలు భారతంలోని యథార్థాంశాలను సప్రమాణంగా విశ్లేషించిన వ్యాసాలివి. మూల భారతంలోని శ్లోకాలను ఉటంకిస్తూ మహాభారత స్వరూపాన్ని ఆవిష్కరించే సత్య దర్శనాలు.

**₹200**




## స్వదేశీ సమాజం

వైవిధ్యంలో ఐక్యత, అనేకత్వంలో సమన్వయం సాధించడమే అంతఃసూత్రం, అదే భారతదేశ ప్రాచీన సనాతన ధర్మం. భారతదేశంలో భేదాలు ఎప్పుడూ యుద్ధాలకు కలహాలకు కారణం కాజాలవు. భారతదేశ శాశ్వతమైన అమరమైన శక్తిని మనం తిరిగి పునరుజ్జీవింప చేయగలుగుతాము. ఆ గొప్ప రోజు వచ్చే ముందు, మన మాతృదేవతని ఆహ్వానిద్దాము

**₹50**




## స్వదేశీ — ఆత్మశక్తి

ఈ దేశ సాంస్కృతిక-ఆర్థిక వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని, స్వ-ధర్మం, స్వ-భాష, స్వ-భూష, స్వ-భవనం, భజన, భోజనం వంటి ప్రాథమిక విషయాలపై భారతీయ తాత్విక చింతన ఆధారపడి ఉంది. దీనిని సాధించాలంటే ప్రజలలో ప్రగాఢమైన ఆత్మ విశ్వాసం, అఖండమైన శ్రద్ధ ఉండాలని ఈ పుస్తకంలో వివరించడం జరిగింది.

**₹50**


## వినురా భారతీయ వీర చరిత – శతకం




భారత దేశ రక్షణకు పోరాడిన వీరుల చరిత్ర ఇది. జెండాను నిలపడానికి కూలిన ధీరుల కథ ఇది. చరిత్రలో చెప్పబడని అసలైన శూరుల వివరణ ఇది అర్ధ భూమండలాన్ని ఏలిన లలితాదిత్యుడి నుండి అక్బర్ గుండెలపై కాలుబెట్టి కత్తి పట్టిన బాయిసా కిరణ్ దాకా 108మంది వీరుల కథలు పద్యం, భావం, వచనం లో...

**₹90**


## చార్వాకం : నాటి నుండి నేటికీ




చార్వాకం' అంటే ఏమిటి? అది పురాతన కాలంలోనే ఉండేదా? లేక ఇప్పుడు కూడా ఉందా? చార్వాకులు ఎలా ఆలోచిస్తారు? ఎలా ప్రవర్తిస్తారు? వారి జీవన లక్ష్యం ఏమిటి? చార్వాక ధోరణి ఇప్పుడు ఎక్కడ ఉంది? అది ప్రపంచాన్ని ఎలా ప్రభావితం చేస్తోంది? ప్రజాజీవితాన్ని ప్రభావితం చేసే ప్రస్తుత చార్వాకా (ప్రచ్ఛన్న చార్వాకాలు) లకు పురాతన చార్వాకానికి పోలిక ఏమిటి? ఈ విషయాలను వివరించేదే ఈ పుస్తకం.


**₹220**

## గంగలో విషనాగులు




"బ్రేకింగ్ ఇండియా" రచయిత రాజీవ్ మల్హోత్రా, విజయవిశ్వనాథన్తో కలిసి చేసిన విస్తృత పరిశోధనల ఉపయుక్త గ్రంథసూచీతో ఆంగ్లంలో వెలువడిన ఉదంతం Snakes in the Ganga" యొక్క సంక్షిప్తరూపమే 'గంగలో విషనాగులు' అనే ఈ పుస్తకం. యోగిక భారత దేశపు సాంస్కృతిక మూలాలను పెకలించే ప్రయత్నాలు చేస్తున్న దేశవిచ్ఛిన్నకర శక్తుల విషయమై హెచ్చరించడమే ఈ పుస్తకపు లక్ష్యం.

**₹360**




## హైదరాబాద్ నిరాయుధ ప్రతిఘటన

హైదరాబాద్ సంస్థానంలో ఉన్న 88శాతం హిందువులపై నిజాం, అతని ఖాక్సర్ పార్టీ దమనకాండకు పాల్పడ్డాయి. ఆనాటి అన్యాయ, నియంతృత్వ నిజాం పాలనకు వ్యతిరేకంగా నిరాయుధ ప్రతిఘటన తప్ప హిందువులకు మరొక మార్గం లేకపోయింది. ఆ ప్రతిఘటన వివరణే ఈ రచన.


**₹70**




## స్వరాజ్య సాధనలో ఆర్ ఎస్ ఎస్

స్వాతంత్ర్యాన్ని స్వరాజ్యంగా మలచడంలో కూడా సంఘం కీలక పాత్ర పోషించింది. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తల్లో దేశం ఎదుర్కొన్న బాలారిష్టాలను, సమస్యలను తీర్చడంలో వేలాది సంఘ స్వయంసేవకులు అపూర్వమైన ధైర్యసాహసాలను, త్యాగాన్ని ప్రదర్శించారు. అలనాటి విశేషాల సమూహమే ఈ పుస్తకం.


**₹120**




## ఆ 15 రోజులు

ఆగష్టు 1 - ఆగష్టు 15 1947 . ఈ 15 రోజుల్లో అనేక సంఘటనలు జరిగాయి....! అవన్నీ ప్రత్యేకమైనవే. ఆ 15 రోజులు మనకు ఎన్నో గుణపాఠాలు నేర్పాయి. ఆ సమయంలో సాగిన ఈ భయంకర మారణకాండలో 10 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ 15 రోజుల కీలక సంఘటనల గురించిన ఉత్కంఠభరిత కథనం ఈ పుస్తకం


**₹150**




## ఖిలాఫత్

టర్కీలోని ఖలీఫా పదవిని పునరుద్ధరించాలంటూ సాగిన ఆందోళనే ఖిలాఫత్ ఉద్యమం. భారత్ తో ఏ మాత్రం సంబంధం లేని ఈ ఉద్యమం దేశ వేర్పాటువాదానికి ఎలా ఆజ్యం పోసిందో తెలిపేదే ఈ పుస్తకం.


**₹120**




## మతం పేరుతో అక్రమాలు న్యాయపోరాటానికి మార్గాలు

క్రైస్తవ మతమార్పిళ్లపై పోరాటం అంశం ప్రధానంగా వ్రాసిన ఈ పుస్తకంలో లీగల్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ జరిపిన ప్రయోగాల గురించి మధ్యమధ్యలో ఉదాహరణలుగా వివరించడం జరుగుతుంది. ఇది న్యాయ (లీగల్) పోరాటం చేసే వారిని దృష్టిలో పెట్టుకుని వ్రాసిన పుస్తకం.

**₹120**




## సెక్యులర్ ప్రపంచంలో సెమిటిక్ మతాలు

అబ్రహామీయ మతాలు (సెమిటిక్ మతాలు) అంటే ఏమిటి? వాటి తాత్విక భూమిక, మూలాలు ఏమిటి? వాటి లక్ష్యం ఏమిటి? అవి పనిచేసే తీరు ఏమిటి? ప్రపంచంలోనేకాక, మన దేశంలో అవి సృష్టించిన, సృష్టిస్తున్న సమస్యలు ఏమిటి? ఈ ప్రశ్నలకు సమాధానమే 'సెక్యులర్ ప్రపంచం'లో సెమిటిక్ మతాలు అనే పుస్తకం.

**₹90**




## క్రైస్తవం : సిద్ధాంతం — స్వరూపం

**సాధారణ ప్రజలకు అర్థంకాని చర్చ్ వ్యవస్థ, అందులోని అధికార క్రమం, వారి విధుల గురించి వివరించడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న వివిధ క్రైస్తవ శాఖలు, వాటి విశ్వాసాలు,ఆ శాఖల ఆవిర్భావానికి దారితీసిన ఘటనలు, పోప్ స్థాయిలో చోటుచేసుకున్న వివాదాలు, హత్యల గురించి కూడా ఈ పుస్తకం తెలియజేస్తుంది.**


**₹290**




## ఇస్లాం అంతరంగం

**ఇస్లాం మతం 13 శతాబ్దాలుగా భారతదేశంలో ఉంది. ఇన్ని వందల సంవత్సరాలుగా హిందూ-ముస్లింలు కలిసి జీవిస్తున్నా, ఇస్లాం మతం పట్ల, ముస్లిం సమాజం పట్ల, హిందువులలో ఎటువంటి అవగాహన లేదు. ముస్లిం మత, సామాజిక, రాజకీయ వ్యవహారాలలో, జీవన విధానాలలో, ఇస్లాం మత ప్రభావం చాలా లోతుగా ఉంది. ఇస్లాం మతతత్త్వ శాస్త్రాలు, న్యాయ శాస్త్రాలపై అవగాహన పెంచేదే ఈ పుస్తకం.**


**₹250**




## ఆఖరు ప్రవక్త — అతని మతం

**డా. మార్గోలియత్ వ్రాసిన 'Mohammad & The Rise of Islam' అనే 600 పేజీల బృహత్ గ్రంథపు సంక్షిప్త అనువాదమే 'ఆఖరు ప్రవక్త – అతని మతం'. ఇస్లాం పుట్టుపూర్వోత్తరాలు తెలుసుకోవాలనుకునేవారికి ఈ పుస్తకం ఉపయుక్తమైనది.**


**₹130**




## టిప్పు నిజస్వరూపం

టిప్పు స్వాతంత్ర్య సమరయోధుడు, ఉదారవాది, సహనశీలి ఇంకా సమర్థవంతమైన పాలకుడని ఆరాధించేవారు కొందరైతే, అతను మతోన్మాది, ఎంతోమందిని పొట్టన పెట్టుకున్న నరహంతకుడని, రేపిస్ట్ అని మరి కొందరి అభిప్రాయం. క్లుప్తంగా చెప్పాలంటే – టిప్పు అభీష్టం నెరవేరి ఉంటే, బహుశా ఒక 4 పాకిస్తాన్లు కూడా ఏర్పాటయ్యి ఉండేది. టిప్పు నిజస్వరూపం, ఉన్నది ఉన్నట్లుగా చూపించడం ఈ పుస్తకం వ్రాయడం వెనుక ఉన్న ముఖ్యఉద్దేశ్యం.

**₹120**




## జిహాద్ – ఇస్లాం నిరంతర మత యుద్ధం

ఈ పుస్తకం ఇస్లాం మూలాధారాలలో ప్రతిబింబించే ఆ మత మూల స్వరూపాన్ని పాఠకుల ముందుంచే ప్రయత్నం చేస్తుంది. ముఖ్యంగా ఇస్లాం యొక్క రెండు ముఖ్య లక్షణాలైన జిహాద్, జిజియాల విషయంలో ఇస్లాం మూల గ్రంథాలు ఏం చెపుతున్నాయో ఉదాహరణ పూర్వకంగా వివరిస్తుంది.


**₹250**




## బంగ్లా హిందువుల అజ్ఞాత మరణకాండ

1947లో భారత విభజన మరియు 1971లో బంగ్లాదేశ్ ఏర్పడిన తర్వాత, హిందూ కుటుంబాలు ఇస్లామిక్ జిహాది మూకల దాడులతో నష్టపోయాయి. 1971-74 మధ్య, ఈ కుటుంబాలు భారతదేశానికి వలస వచ్చాయి. వారు ఛత్తీస్‌గఢ్ రాయ్‌పూర్‌లో శరణార్థి శిబిరంలో కొంతకాలం ఉండి, 1974-76 మధ్య తెలంగాణలో 17 గ్రామాల్లో స్థిరపడ్డారు. ఈ పుస్తకం, రవీంద్రనగర్ 1 & 2 గ్రామాల్లో నివసిస్తున్న బంగ్లాదేశీ హిందూ శరణార్థుల కథను వివరిస్తుంది.


**₹120**




## అజ్ఞాత కాశ్మీర్ ఫైల్స్

2019 ఆగస్టు 5, ఆర్టికల్ 370 తొలిగిపోయిన రోజు. ఆ రోజు కాశ్మీరంపై కరకు చీకటి చెర తొలగిన రోజు. సమగ్ర, స్వాభిమాన, సార్వభౌమ భారత సూర్యుడు వెలిగిన రోజు. ఆ సూర్యుడు వెలగడానికి ముందు, వేర్పాటువాద విషాంధకారంపై ఎందరెందరో మిణుగురులై తమను తాము దహించుకుంటూనే పోరాడారు. ఇంకెందరో ఆకాశంలో తారకలై వెలుగులీనారు. అలాంటి అగణిత వీరవరుల్లో ఓ గుప్పెడుమంది కథ ఇది.


**₹160**




## గోవా ఇంక్విజిషన్ : క్రైస్తవమత విచారణ సంస్థ

16వ శతాబ్దంలో గోవాలో పోర్చుగీస్ వాళ్ళు "గోవా ఇంక్విజిషన్ " పేరుతో భారత్ లో ఈ మత సంస్థను ప్రారంభించారు. 1812 వరకు సాగిన ఈ మత విచారణలో వందల్లో దేవాలయాలని కూల్చి వేశారు, వేల హిందువులను & యూదులను హింసించి చంపారు. ఈ పుస్తకం పై విషయాలను ఆధారాలతో వివరిస్తుంది.

**₹75**




## మిషనరీ మాయాజాలం : పాశ్చాత్య పంజరంలో తాంత్రిక భారతం

భారత సమాజంలో జరుగుతున్న గొడవలు, సంఘర్షణలు పాశ్చాత్య భాషాశాస్త్రం ద్వారా ఏర్పడిన సిద్ధాంతాల ఆధారంగా ఉన్నాయని ఈ పుస్తకం వివరిస్తుంది. బైబిల్ పరంపర ద్వారా ధార్మిక నాగరికత ఎలా ప్రభావితమై అపోహలు, అపసిద్ధాంతాలు ఉద్భవించాయో ఇందులో వివరించబడింది. సామ్రాజ్యవాద భావజాలంలో ధార్మిక నాగరికత ఎలా బందీగా మారిందో అర్థం చేసుకోవాలంటే ఈ పుస్తకాన్ని పూర్తిగా చదవాలి!

**₹250**


www.samvitprakashan.com +91 8520999562 @SamvitPrakashan @Samvitprakashanmedia




## అస్సాం గాథలు

ఇవి గడ్డిపరకల కథలు.
కృష్ణ కుమార్ గోయంకా, హేమంత గొగోయ్, శశిధరన్, ప్రమోద్ దీక్షిత్, మురళీ మనోహర్, ఓం ప్రకాశ్ చతుర్వేది, లెనిన్... ఎవరు వీళ్లంతా? వీళ్లంతా సాధారణ మనుషులే, కానీ వారి జీవితం అసాధారణం. 1990వ దశకంలో ఉగ్రవాదానికి ఛాతీ ఎదురొడ్డిన వీరవరుల కథలే ఈ అస్సాం గాథలు.

**₹150**




## నవదధీచి మనడాక్టర్జీ (గద్య నాటకం)

నిధులు ఇచ్చేవాడూ కార్యకర్తే. ఖర్చు చేసేవాడూ కార్యకర్తే. కార్యకర్తకీ, నేతకి, ధనదాతకీ, ధనస్వీకర్తకీ, ధనం ఖర్చుచేసేవాడికీ మధ్య ఏమాత్రం తేడాలేని భేదరహిత అద్వైత స్థితిని సాధించడమే ఆర్ఎస్ఎస్ ప్రత్యేకత.
దీని అసలు బలం ఇదే.

**₹150**




## కల్చరల్ మార్క్సిజం

'కల్చరల్ మార్క్సిజం' అనే ఈ పుస్తకంలో మార్క్సిస్టు సిద్ధాంతం సాంస్కృతిక వ్యవస్థల్లో ఎలా చొరబడింది, సమాజ వ్యవస్థ, విలువలు, సంప్రదాయాలపై ఏ విధమైన ప్రభావం చూపిస్తుందో రచయిత డా. నిరంజన్ బి. పూజార్ విమర్శనాత్మకంగా విశ్లేషించారు.

**₹130**




## సంచార జాతులు – సమగ్ర సర్వే

తెలంగాణ రాష్ట్రంలో సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో సేకరించిన క్షేత్ర స్థాయి మరియు దత్తాంశాలు (Field Data), ముఖ్యంగా, నిజామాబాద్, మెదక్, సిద్దిపేట వంటి 29 జిల్లాలలో నిర్వహించిన సర్వే ఆధారంగా రూపొందించిన ఎక్సెల్ డేటా (Excel Data) ద్వారా వీరి ఆర్థిక, సామాజిక స్థితిగతులను గణాంకాలతో సహా వివరించడం ఈ నివేదిక లక్ష్యం.

**₹250**

Special Discounts on Bulk Booking

**చిరునామా**

**సంవిత్ ప్రకాశన్ & మీడియా ప్రై.లి.**
**నం.43, ఫస్ట్ ఫ్లోర్, "సాయి మాన్షన్",**
**ఆస్బెస్టాస్ స్టాఫ్ కాలనీ, కార్ఖానా,**
**సికింద్రాబాద్ – 500 009 (తెలంగాణ).**
samvitprakashan@gmail.com

+91 8520999562
www.samvitprakashan.com
@SamvitPrakashan
@Samvitprakashanmedia